క్లుప్తంగా

నిడమనూరులో ఉచిత వైద్య శిబిరం



ఉచిత వైద్య శిబిరం ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ

నిడమనూరు: మండల కేంద్రంలో ఆదివారం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ప్రారంభించారు. వైద్యపరీక్షలకు వచ్చిన వారికి మధ్యాహ్నం బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి, ఫ్రెండ్స్ యూత్ గౌరవ అధ్యక్షుడు నర్సింహ, అధ్యక్షుడు గొల్లపల్లి అఖిల్, వైద్యు లు, వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, జనార్దన్ రెడ్డి, ముస్తఫా, నరేందర్‌రెడ్డి, వెంకన్న, పాషా, శివ యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.3లక్షల విరాళం

కొండమల్లేపల్లి: మండలంలోని కొర్రోనితండా లో నూతనంగా నిర్మిస్తున్న హింగ్లా దేవాలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ జాతీయ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్‌నాయక్ ఆదివారం రూ.3,00,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ సభ్యు లు సన్మానించారు. కార్యక్రమంలో హింగ్లా ఆలయ పూజారి లక్కిరాంనాయక్, బావోజీ ఖండ్యానాయక్, కొర్ర రమేశ్, కొర్ర నాను నాయక్, హతిరాంనాయక్, శంకర్‌నాయక్, మన్యనాయక్, నరేందర్‌నాయక్, లోక్య నాయక్, దస్రూనాయక్, నీలందర్, భీమ్‌సింగ్, శంకర్, నవీన్, మాత్య, భాషా, నగేశ్ తదితరు లు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వాసికి అంతర్జాతీయ అవార్డు



మదర్ థెరిస్సా అంతర్జాతీయ అవార్డు అందుకుంటున్న హన్యనాయక్

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని బాపూజీన గర్‌కు చెందిన ధీరావత్ హన్యనాయక్ చేస్తున్న సామాజిక సేవను గుర్తించి ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఎడ్యుకేషన్ అండ్ మేనేజ్‌మెంట్ వారు మదర్ థెరిస్సా అంతర్జాతీయ అవార్డును అందజేశారు. న్యూఢిల్లీలోని సుప్రీం కోర్టు సమీపంలో గల శ్రీకృష్ణ మెనాన్ ఆడిటోరియం లో సెప్టెంబర్ 30న కార్యక్రమంలో సంస్థ ప్రముఖులు ఎస్‌ఎస్‌ఎన్ బాబు, సోని, సక్సెనా, రావు, డేవిడ్ చేతుల మీదుగా హన్యనాయక్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు తనకు రావడం చాలా ఆనందంగా ఉందని హన్య నాయక్ అన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

మిర్యాలగూడ: సోనియాగాంధీ ఇటీవల ప్రక టించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల వారు కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఆ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్‌ఆర్ అన్నారు. ఆదివారం వేములపల్లి మండల కేం ద్రానికి చెందిన భవాని తాపీ మేస్త్రీ యూనియన్‌కు చెందిన 50 కుటుంబాలు ఎం పీపీ పుట్టల సునీత ఆధ్వర్యంలో పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బీఎల్‌ఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావు ఎల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు తమ్మడబోయిన అర్జున్, నాయకులు నాగవెల్లి మధు, రేగట్టి రవీందర్‌రెడ్డి, పుట్టల శ్రీనివాస్, హాజీ, గంజి శ్రీనివాస్, పుట్టల వెం కన్న, గిరి, చంటి, వెంకన్న తదితరులున్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

చింతపల్లి: మండల పరిధిలోని చాకలిశేరిపల్లి గ్రామానికి చెందిన పలువురు ఆదివారం స్థానికంగా దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, దొంతం చంద్రశేఖర్ రెడ్డి, విద్యాసాగర్‌రావు, నరేందర్‌రావు తదిత రులు పాల్గొన్నారు.

గణపతి ఉత్సవాలు ఐక్యతకు నిదర్శనం

హాలియా: గణపతి ఉత్సవాలు ఐక్యతకు నిదర్శ నమని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. హాలియా మున్సిపాలిటీలోని 3వ వార్డులో సీకే యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని ఆదివారం నిమజ్జనానికి తరలించారు. ఈసం దర్భంగా మండపం వద్ద నిర్వహించిన గణపతి పూజల్లో బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో తిరుమలగిరి వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, తిరుమలనాథ ఆలయ చైర్మన్ బుర్రి రాంరెడ్డి, మాజీ కోఆపరే టివ్ కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ యువజన కమిటీ అధ్యక్షుడిగా రవి

త్రిపురారం: యువజన కాంగ్రెస్ త్రిపురారం మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెం దిన పీబీ రవి, ప్రధాన కార్యదర్శిగా కంపాలప ల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానికంగా నిర్వహిం చిన ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం రవి, బాలకృష్ణకు సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి నియామకపత్రాలు అందజేశారు.

పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

మిర్యాలగూడ టౌన్: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణతో పాటు మున్సిపల్ కార్యా లయం ఎదుట స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, శానిటరీ ఇన్‌స్పె క్టర్ వెంకటరమణ, కౌన్సిలర్ ఉదయ్ భాస్కర్, మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ శ్వేతారెడ్డి, హాసిం బాబా తదితరులున్నారు. అదేవిధంగా తడకమళ్ల గ్రామంలో పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు శ్రమదానం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సకినాల మురళిమోహన్ పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయం ఆధ్వర్యంలో...

మిర్యాలగూడ పట్టణంలోని బీఎస్‌ఎన్‌ఎల్ కార్యా లయం, సుందరయ్య పార్క్, గ్రంథాలయం వద్ద కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు, స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. విద్యాలయం ప్రిన్సిపాల్ మహేష్ మాట్లాడుతూ ప్రతిఒక్కరికి స్వచ్ఛతపై అవగాహన కల్పించాలన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం

హాలియా: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని హాలియా మున్సిపల్ కమిష నర్ కందిమళ్ల వీరారెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలో మున్సిపల్ సిబ్బందితో కలిసి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ పరిసరాలు, బస్టాండ్ పరిసర ప్రాంతాలతో పాటు ప్రధాన చౌర స్తాలో రోడ్లను శుభ్రం చేసి చెత్తాచెదారాన్ని తొలగిం చారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణ ఎదుట మానవహారం నిర్వహించి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. హాలియా పబ్లిక్ స్కూల్, టైం స్కూల్ విద్యార్థులకు స్వచ్ఛ ప్రతిజ్ఞ, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజే శారు.

పరిశుభ్రతపై అవగాహన

త్రిపురారం: ఇంటితో పాటు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని త్రిపు రారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం స్వచ్ఛతా హీ సేవా వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో గ్రామస్తులకు పరిశు భ్రతపై మండల అధికారులతో కలిసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భిక్షం రాజ్,



మిర్యాలగూడలో పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

పంచాయతీ కార్యదర్శి కొడిరెక్క రాజేందర్, శ్రీను, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బాదలాపురంలో స్వచ్ఛతా హీ సేవ

మిర్యాలగూడ: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం మిర్యాలగూడ మండలం బాద లాపురంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ పను లను ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి పర్యవేక్షిం చారు. కార్యక్రమంలో ఎంపీఓ వీరారెడ్డి, పం చాయతీ కార్యదర్శి శైలజ, కార్మికులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

దేవరకొండ: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలం పల్లి నర్సింహ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్ర మంలో భాగంగా ఆదివారం దేవరకొండ పట్టణం లోని ఖిలా ఆవరణలో శ్రమదానం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్ భూదేవిసైదులు, ప్రశాంతి, జాఫర్‌అలీ, మెప్మా, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

ఎస్‌బీఐ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో:

దేవరకొండ ఎస్‌బీఐ, దేవరకొండ స్పోర్ట్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని అవు ట్‌డోర్ స్టేడియంలో శ్రమదానం నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్‌బీఐ ఆర్‌ఎం అలీమొద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై ఓబీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్ వీటీతో కలిసి అవుట్‌డోర్ ఆవరణలో పిచ్చి మొక్క లు తొలగించారు. కార్యక్రమంలో ఏజీఎం సన్యా స్‌రాజు, ప్రశాంత్, చరణ్, గోపాలకృష్ణ, శాం తినాయక్, సీనయ్య, అసోసియేషన్ సభ్యులు తదిత రులున్నారు.

ఎక్కడపడితే అక్కడ చెత్త వేయొద్దు

అడవిదేవులపల్లి: ఎక్కడపడితే అక్కడ చెత్త వేయొ ద్దని జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొత్త మర్రెడ్డి అన్నారు.



హాలియాలో ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ కమిషనర్, సిబ్బంది



దేవరకొండలో పిచ్చి మొక్కలు తొలగిస్తున్న ఎస్‌బీఐ ఆర్‌ఎం అలీమొద్దీన్

ఆదివారం అడివిదేవులపల్లి మండల కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. కో ఆప్షన్ సభ్యులు బాబుజాన్, ఉప సర్పంచ్ కొండల్, గ్రామ కార్యదర్శి వాసుదేవారెడ్డి, రైతు మండల సమన్వయ సమితి అధ్యక్షులు సూర్యానాయక్ తదిత రులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి రోడ్లపై చెత్తను తొల గించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంధం సురే ష్, కార్యదర్శి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి: ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ పుట్టల సునీత కోరారు. ఆదివారం వేములపల్లి మం డల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించారు. కార్యక్రమం లో జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, సీనియర్ అసిస్టెంట్ ఫాతిమా జహేరా, ఎంపీఓ సంగీత, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్, ఏపీఓ మిరాజోద్దిన్, సందీప్, కృపయ్య, యాదగిరి, శశికళ, సైదులు, రజిత పాల్గొన్నారు.

పేదల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ: రాష్ట్రంలోని పేదల అభివృద్ధికి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమ లు చేస్తున్నారని ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. మిర్యాలగూడ మండలంలోని దొండవారిగూడెం గ్రామానికి చెందిన 180 మందికి ప్రభుత్వం మం జూరు చేసిన ఇళ్ల పట్టాలను ఆదివారం స్థానికంగా ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ గ్రామానికి ఇప్పటివరకు రూ.11.07కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరిగిం దన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, ఆర్డీఓ చెన్నయ్య, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, పార్టీ మండల అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, సర్పంచ్ ఎల కాని సుజాతరమణ, నాయకులు పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన వారందరికీ న్యాయం చేస్తాం

దామరచర్లలో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతు లందరికీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. భూములు కోల్పోయిన 680 మందికి ఆదివారం దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో హక్కు పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ పవర్ ప్లాంట్ వల్ల దామరచర్ల శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. భూములు కోల్పోయిన వారి కుటుంబంలోని నిరుద్యోగులకు ప్లాంట్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు



దొండవారిగూడెంలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, డీసీఎం ఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఏఎం సీ చైర్మన్ భైరం బుచ్చయ్య, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, ఎంపీపీ నందనిరవితేజ, జెడ్పీటీసీ ఆంగోతు లలితహాతీరాంనాయక్, వైస్ ఎంపీపీ కటికం సైదులురెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్‌ఎస్‌లో చేరికలు

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతు న్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం మాడ్గులపల్లి మండలం గుర్ర ప్పగూడెం గ్రామానికి చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, జిల్లా కోఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ నేతృత్వంలో స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్ర మంలో మోహన్‌దాస్, దామోదర్‌రెడ్డి, దేవిరెడ్డి వెం కట్‌రెడ్డి, నాగరాజు, ఎండీ షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డికి బీపీ పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

మాడుగులపల్లి : ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యద ర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. భగత్‌సింగ్ జయంత్యుత్సవాలను పురస్కరించుకొని ఆదివారం మాడుగులపల్లి మండలంలోని ఆగామో త్కూర్ గ్రామంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామగ్రామాన వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద లకు ఉచిత వైద్య పరీక్షలు చేసేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. వైద్య శిబిరానికి సహక రించిన మిర్యాలగూడ అపోలో రీచ్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్య సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన, సీఐటీయూ, డీవైఎఫ్ఐ నాయకులు రొండి శ్రీనివాస్, పతాని శ్రీను, నాయకులు బంటు రాజు, పతాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలి

మిర్యాలగూడ అర్బన్: కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ప్రమాదంలో గాయ పడిన పెయింటింగ్ కార్మికుడు పందుల వినోద్‌కు పెయింటింగ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమం లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేష్, సీఐటీయూ జిల్లా నాయకులు మల్లు గౌతంరెడ్డి, బీఎం నాయుడు, మంద రాజు, సైదులునాయక్, వల్లబట్ల సురేందర్, గోవర్ధన్‌రెడ్డి, కోటి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి కుటుంబానికి న్యాయం

- మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి

త్రిపురారం: రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. ఆదివారం త్రిపురారం మండల కేంద్రంలోని ఎంపీపీ అను ముల పాండమ్మ నివాసంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని తండాలను కలుపుతూ రోడ్లు నిర్మించడంతో పాటు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, కరెంటు ఇచ్చానని అన్నారు. పోలీసులతో తప్పుడు కేసులు పెట్టి అరాచకపు పాలన సాగిస్తున్న కేసీఆర్‌కు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. యాదవులకు గొర్రెల ఇవ్వడం ఓట్ల కోసమేనని అన్నారు. ప్రత్యేక తెలం గాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. దళితులకు మూడెకరాల భూమి, సీఎం పదవి ఇస్తానని కేసీఆర్ మోసం చేశాడని అన్నారు. 2004లో తాను మంత్రిగా ఉన్నప్పుడే రూ.1300 కోట్ల విద్యుత్ బకాయిలు చెల్లించి ఉచిత కరెంట్ ఇచ్చామని గుర్తుచేశారు. ప్రస్తుతం డబుల్ బెడ్‌రూం



మాట్లాడుతున్న కుందూరు జానారెడ్డి

పేరిట ప్రభుత్వం అగ్గిపెట్టెల్లాంటి ఇళ్లు కడుతున్నా రని ఆరోపించారు. దళిత బంధు, బీసీ బంధు పేరిట బీఆర్‌ఎస్ నాయకులు వసూళ్లకు పాల్పడుతు న్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామ న్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్య క్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి, ఎంపీపీ గౌరవ సల హాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసి డెంట్ బిట్టు రవికుమార్, కసిరెడ్డి నరేష్, ఐఎన్‌టీ యూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వెంకట్రాం, మహిళ అధ్యక్షురాలు పద్మ, హనుమయ్య, అనుముల వెంకట్‌రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థికసాయం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని తిమ్మయ్యపాలెం గ్రామానికి చెందిన గిరిజన విద్యా ర్థిని బాణావత్ అఖిల పశ్చిమబెంగాల్‌లోని ఖరగ్ పూర్ ఐఐటీలో సీటు సాధించింది. అక్కడికి వెళ్లేం దుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయా న్ని వన్‌చాలెంజ్ సభ్యులు, ఫౌండేషన్ చైర్మన్, డీఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన తన ఫౌండేషన్ సభ్యుల ద్వారా రూ. 50వే లు పంపించారు. ఈ సాయాన్ని ఫౌండేషన్ సభ్యు లు ఆదివారం అఖిలకు అందించారు.

ఆర్థికసాయం అందజేత

డిండి: మండల కేంద్రానికి చెందిన కటికర్ల చెన్నయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. డిండి పట్టణానికి చెందిన శివ పార్వతీ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా తవక్లాపూర్ గ్రామంలో వివిధ కార ణాలతో నలుగురు మృతి చెందగా బాధిత కుటుం బాలకు అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పొన్నగంటి అలివేలు కృష్ణయ్య ఒక్కో కుటుంబానికి రూ.3 వేల చొప్పున రూ.12 వేల ఆర్థికసాయం అం దజేశారు. కార్యక్రమంలో పొలం శ్రీనివాస్, సుధాక ర్, లక్ష్మణ్, సాయిబాబా, రాములు, పర్వతాలు, సత్యం, దేవేందర్‌రావు, పాలేశ్వర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన మామిళ్ల లింగంయాదవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుం బానికి డీసీఎం ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రూ.35వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గిరి, సలిచీమల పర్వ తాలు, పాక లక్ష్మయ్య, కుంభం శ్రీను, చంద్రమౌళి, నరసింహ, విష్ణు, జి.శ్రీను, నాగు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వవిద్యార్థులు

త్రిపురారం: మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామం లో జెడ్పీ ఉన్నత పాఠశాల 1995–96లో 10వ తర గతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భం గా తమకు బోధించిన ఉపాధ్యాయులను సన్మానిం చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవి నాయక్, గుర్రం వెంకటేశ్వర్లు, అబ్దుల్ భారి, రమేష్ రెడ్డి, బషీర్, ఖజా బాబా, శ్రీనివాస్, వీరాంజనేయు లు, ఉపేందర్, వీరేంద్ర నాద్, కవిత, మంగమ్మ, సరిత, లలీత, అష్ రఫీ పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు గుణపాఠం చెప్పాలి

- మాజీ మంత్రి రవీంద్రనాయక్



మాట్లాడుతున్న మాజీ మంత్రి రవీంద్రనాయక్

దేవరకొండ: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కమిటీ సభ్యుడు ధరావత్ రవీంద్రనాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం దేవరకొండలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంతో మంది యువకుల బలిదానాల తో ఏర్పడ్డ తెలంగాణ నేడు ఆగమైందని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన 10ఏళ్లలో రూ.30లక్షల కోట్ల నిధులను ముఖ్యమంత్రి కేసీఆర్ దుర్వినియోగం చేశాడని ఆరోపించారు. ఎన్నో వేల ఎకరాల ప్రభుత్వ భూములను బినామీలకు కేసీఆర్ కట్టబె ట్టాడని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల అవినీతికి పాల్పడిందని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఆచరణకు సాధ్యంకాని హామీలను గుప్పిస్తూ ముఖ్యమంత్రి తెలంగాణ ప్రజలను మభ్యపెడుతున్నాడని దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబును సీఐడీ అధికారులు జైలుకు పం పినట్లే తెలంగాణలోనూ దర్యాప్తు సంస్థలు కేసీఆర్ కుటుంబం చేసిన లక్షల కోట్ల అవినీతిపై విచారణ చేపట్టి కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వే షన్లు కల్పించిన ఘనత ప్రధాని మోదీదేనన్నారు. సమావేశంలో కర్నాటి సురేష్, గుండాల అంజయ్య, గాజుల మురళి, బెజవాడ శేఖర్, నర్సింహ, సహ దేవ్, రవి, చందీశ్వర్, హరి, సైదులు పాల్గొన్నారు.

మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలి

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడను జిల్లాగా ప్రక టించాలని నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శం కర్‌నాయక్, ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ సీడీ రవికుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మిర్యాల గూడ పట్టణంలోని సాగర్ రోడ్డులో గల ఎన్‌టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద మిర్యాలగూడ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షను వారు ప్రారంభించి మాట్లాడారు. మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించేందుకు స్థానిక ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జిల్లా ఏర్పాటు ఖాయం..

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మిర్యాలగూడ జిల్లాగా ఏర్పాటు కావడం ఖాయ మని కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బీఎల్‌ఆర్) ధీమా వ్యక్తం



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్

చేశారు. రిలే నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు కోసం జరిగే ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్, గాయం ఉపేందర్‌రెడ్డి, పాదిల శ్రీనివాస్, మాలోతు దశరథనాయక్, రాజు, మునీర్, మాడుగుల శ్రీనివాస్, నగేష్, బాబురావు, మధు, జోసఫ్, వెంకయ్య, రాపోలు పరమేష్, అం జయ్య, జయరాజు, దుర్గయ్య ఉన్నారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో నిరసన

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలని ఆదివారం పట్టణంలోని షాబునగర్‌లో బీసీ సంఘం ఆధ్వర్యంలో దున్నపో తుకు వినతి పత్రం అందిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్య క్షుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు కలిగిన మిర్యాల గూడను జిల్లాగా ప్రకటించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో దాసరి వం శీ, గణేష్, అర్యన్, వెంకటేష్, నాగరాజు, అశోక్, దిలీప్, బషీర్, మున్నాబాయ్, గోపిచందర్, శివ, చరణ్, చైతన్య, సంతోష్ తదితరులున్నారు.

మున్సిపల్ కార్మికులకు రూ.21వేల వేతనమివ్వాలి

దేవరకొండ: మున్సిపల్ కార్మికులకు ఆంధ్రప్రదేశ్ తరహాలో తెలంగాణ ప్రభుత్వం రూ.21వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్య దర్శి నల్లా వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 8 నుంచి చేపట్టనున్న నిర వధిక సమ్మె నేపథ్యంలో మున్సిపల్ కార్మికులతో కలిసి దేవరకొండ మున్సిపల్ కమిషనర్‌కు ఆదివారం సమ్మె నోటీసు అందజేశారు. వారిలో నాగరాజు, పొట్ట తారమ్మ, కొత్తపల్లి జంగమ్మ,



మున్సిపల్ కార్యాలయంలో అధికారికి సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

పొట్ట శేఖర్, రాంబాబు, యేసు, రాము తదితరు లు ఉన్నారు.

ప్రతీ సంక్షేమ పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా



తిమ్మయ్యపాలెంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న కంకణాల నివేదితారెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని బీజేపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ కంకణాల నివేదితారెడ్డి అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండలంలోని తిమ్మయ్యపాలెం గ్రామపంచాయతీలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ వివరించారు. ఈ సందర్భంగా నివే దితారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీలను విస్మ రించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ప్రధానమంత్రి ముద్ర పథకం ద్వారా రాష్ట్రంలో రూ.56.61లక్షల రుణాలను మం జూరు చేసినట్లు తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి రాష్ట్రంలోని 39.50లక్షల మంది రైతు లకు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాండు నాయక్, శక్తికేం ద్ర ఇన్‌చార్జ్ రాజు, సూర్య, బూత్ అధ్యక్షుడు బాలు నాయక్, మహిళా నాయకురాలు భారతి, సామ్రాజ్యం, విజయ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పెద్దవూర: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సం దర్భంగా వారు ఆదివారం పెద్దవూరలో కళ్లకు గంత లు కట్టుకుని నిరసన తెలిపారు. వీరి సమ్మెకు బుసి రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి సంఘీభావం తెలిపారు. మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసి, రూ.5వేల ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మేరెడ్డి జైపాల్‌రెడ్డి రూ.2వేల ఆర్థిక సాయం అందజే శారు. కార్యక్రమంలో తిరుమలగిరి వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లిం గయ్య, జనార్ధన్‌రెడ్డి, ప్రజానాట్య మండలి జిల్లా సహాయ కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, ఆశా వర్కర్లు వెంకటమ్మ, సత్తమ్మ, కృష్ణవేణి, మరియమ్మ, జయమ్మ, శారద, లక్ష్మీ, శాంతి, శ్రీదేవి, మంగమ్మ తదితరులు

విద్యార్థులకు ఉచిత తరగతులు

మిర్యాలగూడ: బంజారా మహిళ ఎన్‌జీఓ ఫౌండర్ డాక్టర్ ఆనంద్ హరిప్రియ, సుజాత సంయుక్తంగా మిర్యాలగూడ ప్రభుత్వ గిరిజన హాస్టల్‌లో 6–8వ తరగతి విద్యార్థులకు ఆదివారం ఉచితంగా ఇం గ్లిష్, గణితం ఫౌండేషన్ క్లాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలాజీనాయక్ మాట్లా డుతూ పేద విద్యార్థులకు డాక్టర్ ఆనంద్ అం దిస్తున్న సేవలు అభిందనీయమన్నారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు కుర్రకాంతి కృష్ణకాంత్, రత్నకుమార్, రవి, నాగేందర్, వెంకన్న, ఈసీ గోపాల్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

- **రూ.1.21 లక్షలకు గణేశ్ లడ్డూ వేలం**

పెద్దవూర: మండల కేంద్రంలోని హనుమాన్‌కాల నీలో 13 రోజుల పాటు పూజలు అందుకున్న గణేష్ లడ్డూకు ఆదివారం వేలం నిర్వహించగా రూ.1.21 లక్షలకు మండల కేంద్రానికి చెందిన బొడ్డు రవి దక్కించుకున్నాడు. అదేవిధంగా లచ్చయ్య రూ.35వేలకు కలషాన్ని దక్కించుకున్నాడు.

- **చేయూతనివ్వడం అభినందనీయం**

మిర్యాలగూడ అర్బన్: కార్మికుడు చనిపోతే ఆ కుటుంబానికి తోటి కార్మికులు అండగా నిలిచి చేయూతనివ్వడం అభినందనీయమని ట్రాఫిక్ ఎస్ఐ మోహన్, ఏఎంసీ డైరెక్టర్ పత్తిపాటి నవాబు అన్నారు. ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న కత్తుల గిరి ఆదివారం అనారోగ్యంతో గత నెల 4న మృతి చెందాడు. దీంతో స్నేహ అప్పీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.25 వేల ఆర్థికసాయాన్ని ఎస్ఐ, ఏఎంసీ డైరెక్టర్ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

- **'పోస్టుమాన్ అవతారమెత్తిన నోముల భగత్'**

త్రిపురారం: నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ పోస్టుమాన్ అవ తారమెత్తాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుం దూరు జయవీర్‌రెడ్డి ఆరోపించారు. త్రిపురారం మండలంలోని మునగబావిగూడెం గ్రామానికి చెం దిన 20 కుటుంబాల బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నోముల భగత్ స్థాయి, అర్హ తను మించి మాట్లాడడం మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. జానారెడ్డి కుటుంబం తమ సొంత డబ్బులతో ఆపద వచ్చిన కార్యకర్తలను ఆదుకుం టుందన్నారు.

- **బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి**

మాడుగులపల్లి: బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మకంటి నర్సింహ అన్నారు. ఆదివారం మాడుగులపల్లి మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ నాయకత్వ పటిమతో దేశం అన్నిరం గాల్లో పురోగమిస్తుందని పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు.

- **గణేశ్ నిమజ్జనంలో ఇరువర్గాల ఘర్షణ**

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీలోని హిల్‌కాలనీ కొండపైన ఉన్న స్ఫూర్తి వినాయక, మార్కెట్‌లో ఉన్న ఫ్రెండ్స్ వినాయక గ్రూపుల మధ్య శనివారం అర్ధరాత్రి ఘర్షణ నెలకొంది. డీజేలో వచ్చే పాటలు, బాణాసంచా కాల్చే విషయంలో ఇరువ ర్గాల మధ్య ఘర్షణ జరిగినట్లు పోలీసులు తెలిపారు. రాళ్లు రువ్వుకోవడంతో పోలీస్ వాహనం మిర్రర్ పగిలిందని పేర్కొన్నారు. ఇరువర్గాలపై న్యూసెన్స్ కేసు నమోదు చేసి డీజేలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సంపత్‌గౌడ్ తెలిపారు.